ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
గురువారం | 04 సెప్టెంబరు , 2025 | పేజీలు : 06




మా భూముల్లో రోడ్డు వద్దే వద్దు

# భూ భారతి దరఖాస్తులకు ప్రాధాన్యత

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

### దరఖాస్తులను పెండింగ్ ఉండొద్దు

**ప్రజాపక్షం/యాదాద్రి :** భూ భారతి రెవిన్యూ సదస్సుల్లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలన్నారు.




### అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట :** భూభారతి చట్టం అములులో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించడం ద్వారా రెవెన్యూ సేవలు ప్రజల చెంతకు వెళ్ళేలా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఆర్‌డిఓలు, తహశీల్దార్లతో వెబెక్స్ ద్వారా భూభారతి, ప్రజావాణి అర్జీలు, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా, మీసేవ సర్టిఫికెట్ల పెండింగ్‌పై సమావేశం నిర్వహించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలపై రెవెన్యూ డివిజనల్ వారీగా సమీక్షిస్తూ చాలా రోజులుగా పరిష్కారం కానీ భూ సమస్యలకై భూభారతి చట్టం రూపొందించటం జరిగిందని, ఒకవేళ తిరస్కరణకు గురైన అర్జీలకు సరైన కారణాలతో వివరించాలని సూచించారు. ఆర్‌ఎస్‌ఆర్ అదనపు నమోదులు ఉన్న సర్వే నంబర్లను గ్రామాల వారీగా గుర్తించి, రికార్డులు పరిశీలించి, క్షేత్రస్థాయి పర్యటన చేసి భూమిలేని రైతులకు నోటీసులు జారీ చేసి తొలగించాలని అదే విధంగా ఎవరికైతే ఆన్‌లైన్‌లో నమోదు కావాలో వారి పేర్లు నమోదు చేయాలన్నారు. రాష్ట్రస్థాయి ప్రజావాణి, జిల్లా ప్రజావాణిలలో వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని అన్నారు. ఎక్కడో మారుమూల ప్రాంతం నుండి జిల్లా కేంద్రానికి వచ్చి వారి సమస్యకు పరిష్కారం దొరకుతుందని ఎంతో ఆశతో వచ్చి అర్జీలను సమర్పిస్తున్నారని అట్టి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రెవెన్యూ అధికారులు రైతులకు సహాయపడే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు. స్లాట్ బుక్ చేసిన లబ్దిదారులకి ఆ రోజే రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని ఒకవేళ తహశీల్దార్ అందుబాటులో లేకపోతే డిప్యూటి తహశీల్దార్‌కు ఇంచార్జి ఇవ్వాలని, తహశీల్దార్ కార్యాలయంలో రోజువారి రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఒక రిజిష్టర్ నిర్వహించాలని, ఆయన గానీ, ఆర్‌డిఓలుగాని తనిఖీలు చేసినప్పుడు అట్టి రిజిస్టర్‌ని పరిశీలించడం జరుగుతుందన్నారు. పేదవాని సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని వాటి నిర్మాణం కొరకు ఇసుక ఉచితంగా ప్రభుత్వం అందిస్తుంది కాబట్టి రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఎంపిడిఓలను సమన్వయం చేసుకుంటూ, పంచాయితీ కార్యదర్శుల ద్వారా గ్రామాల వారీగా సమాచారం తీసుకొని ప్రతి ఇంటికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.



## రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

### ఇసుక అక్రమార్కులపై ఉక్కుపాదం...ఎస్ఐ

**ప్రజాపక్షం/డిండి :** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను బుధవారం డిండి ఎస్ఐ బాలకృష్ణ సీజ్ చేశారు. కొంత మంది వ్యక్తులు ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బంది ప్రతాప్ నగర్ శివారులో తనిఖీలు నిర్వహించగా, ప్రతాప్ నగర్ వాగు నుండి ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఎస్ఐ సీజ్ చేశారు. సంబంధిత ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ తరలించి డ్రైవర్లపై కేసు నమోదు చేశారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక ఇచ్చేందుకు ఇసుక క్వారీలను ఎంపిక చేసిందని అక్కడే ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక తీసుకెళ్లేందుకు తహశీల్దార్ కార్యాలయంలో అనుమతి పొంది ఇసుక రవాణా చేసుకోవాలని, దళారుల వద్ద అధిక ధరలకు ప్రజలు ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొనుగోలు చేయొద్దని సూచించారు. అక్రమంగా ఇసుక తరలించే వారిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ బాలకృష్ణ హెచ్చరించారు.

## నల్లబెల్లం, పటిక స్వాధీనం...

### నిందితుడిపై కేసు నమోదు...ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్



**ప్రజాపక్షం/డిండి;** నల్గొండ జిల్లా ప్రొహిబేషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సూచనల మేరకు నల్ల బెల్లం, పటిక అక్రమంగా కలిగి ఉండడంతో పాటు అక్రమ రవాణా చేయడం తగదని దేవరకొండ ఎక్సైజ్ అండ్ ప్రొహిబేషన్ సిఐ శ్రీనివాస్ అన్నారు. బుధవారం విశ్వసనీయ సమాచారం మేరకు దేవరకొండ ఎస్‌హెచ్‌వో బృందం గుండ్లపల్లి (డిండి) మండల పరిధిలోని తవక్లాపూర్ చెర్కుపల్లి రోడ్డులో నిఘా నిర్వహించి అక్రమంగా బెల్లం, పటిక తరలిస్తున్న వ్యక్తి ఉన్నాడని, స్వాధీనం చేసుకున్న నల్ల బెల్లం 15 సంచుల్లో 450 కిలోలు, పటిక 30కిలోలు స్వాధీనం చేసుకున్నారు. నల్లబెల్లం, పటిక తరలిస్తున్న టిఎస్ 15 హెచ్‌వి 2427 టాటా ఇండియా వాహనంను దేవరకొండలోని ప్రొహిబేషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు.

## ఉపాధ్యాయురాలి సస్పెన్షన్

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయురాలిగా విధులను నిర్వర్తించిన సమయంలో ప్రధాన మంత్రి శ్రీ యోజన పథకం ద్వారా విడుదలైన నిధుల దుర్వినియోగానికి పాల్పడినందుకు గాను ఉపాధ్యాయురాలి గోగికార్ మాధవిని సస్పెన్షన్ చేస్తూ జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే నిధుల దుర్వినియోగం విషయంపై విచారణకు వచ్చిన జిల్లా ఫైనాన్స్, అకౌంట్స్ అధికారి, మండల విద్యాశాఖాధికారిలపై అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా వారి విధులను అడ్డుకున్నారని, తన విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని అందుకు గాను క్రమశిక్షణా చర్యల కింద ఆమెను సస్పెన్షన్ చేస్తున్నట్లు భిక్షపతి పేర్కొన్నారు.

### ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం

# పేదలకు సన్నబియ్యం పంపిణీ

### నూతన రేషన్‌షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి



**ప్రజాపక్షం/ తిరుమలగిరి సాగర్:** ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని పేదలకు సన్న బియ్యం పంపిణీతో కడుపు నింపే ప్రయత్నం చేసిందని నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన రేషన్ షాపును జైవీర్ రెడి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌక ధరలదుకాణాల ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకుఅందిస్తు సన్నబియ్యాన్ని ప్రతి ఒక్క రేషన్ దారుడు తీసుకోవాలని సూచించారు రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియని ఆయన తెలిపారు.అనంతరం తిరుమలగిరి సెంటర్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల శిథిలావస్థలో ఉండడంతో దాని మరమ్మతులకు నిధులు మంజూరు చేసి.పాఠశాల మరమ్మతు పనులు ఏ విధంగా సాగుతున్నాయో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, తాసిల్దారు అనిల్ కుమార్ ,వైస్ చైర్మన్ కలసానిచంద్రశేఖర్,కాంగ్రెస్ జిల్లా నాయకులు శాగం పెద్ది రెడ్డి,మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్,దేవస్థాన కమిటీ చైర్మన్ శాగం నాగిరెడ్డి,శాగం రాఘవరెడ్డి,మత్స్య సహకార సంఘం చైర్మన్ పిట్టల కృష్ణ, సామాజిక కార్యకర్త పగడాల సైదులు యాదవ్,ఆవుల నాసర్ రెడ్డి,నాగేంద్ల చిన్న భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నెమలి శ్రీధర్ రెడ్డి , కాసి మల్ల ప్రవీణ్ , కెలావత్ నగేష్ వల్లందాస్ వెంకటేశ్వర్లు మండల రేషన్ షాప్ డీలర్స్, చాంద్ భాషా ,శాగం గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఏసి, ఫ్రిడ్జ్ మెకానిక్‌లో ఉచిత శిక్షణ

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** నల్లగొండ శివారులోని ఎస్‌బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో గ్రామీణ నిరుద్యోగ పురుషులకు ఏసి, ఫ్రిడ్జ్ మెకానిక్‌లో ఉచిత శిక్షణ అందిస్తున్నామని సంస్థ సంచాలకులు రుఘపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజనం కల్పిస్తామని పేర్కొన్నారు. పదవ తరగతి పాసైన 18 నుండి 45 సంవత్సరాలలోపు నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల వారు అర్హులని తెలిపారు. ఆసక్తి గలవారు సంస్థ ఆఫీసులో సెప్టెంబర్ 5లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు 9701009 265 ను సంప్రదించాలన్నారు.



## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**ప్రజాపక్షం/మునగాల:** మండల పరిధిలోని మొద్దుల చెర్వు స్టేజీ సమీపంలోని చెరువులో బుధవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. అటుగా వెళ్తున్న స్థానికులు గమనించి మునగాల పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని, ఈత కోసం వెళ్లి మృతి చెందాడా..? లేక ఎవరైన హత్యచేసి పడవేశారా..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఏదైన సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గుర్తు తెలియని మృతదేహంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉచితవైద్య శిబిరం




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : బూర శ్రీనివాస్ గౌడ్ జ్ఞాపకార్థం వినాయక నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటి సభ్యులు ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించడం అభినందనీయమని పలువురు నాయకులు అన్నారు. బుధవారం తాళ్ళగడ్డలోని పాత డిఎస్పీ ఆఫీసు సందులో యువ డాక్టర్ బూర శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత చిరంజీవి యువ జన విభాగం జిల్లా అధ్యక్షుడు బైరు వెంకన్న గౌడ్, బిఆర్ఎస్ నాయకులు కక్కిరేణి నాగయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు శనగాని రాంబాబు గౌడ్, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులు గౌడ్, కక్కిరేణి సత్యనారాయణ, బూర వెంకన్న, డాక్టర్లు సందీప్, వట్టికొండ త్రినాథ్, శ్రీప్రియ పాల్గొన్నారు.

## సుధాకర్ రెడ్డి మరణం బాధాకరం

**ప్రజాపక్షం/నల్లగొండ(మాడుగులపల్లి):** మండలంలోని చెర్వుపల్లి గ్రామం మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,గుర్రం సుధాకర్ రెడ్డి మరణించడంతో బుధవారం నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి చెర్వుపల్లి గ్రామంలోని వారి నివాసంలో సుధాకర్ రెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెం ట మండల మాజీ వైస్ ఎంపీపీ సూది రెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ కందిమళ్ళ నరేందర్ రెడ్డి,వెన్న శ్రవణ్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్,మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మేకల అరవింద్ రెడ్డి, మాజీ సర్పంచ్, బొర్రాజు సైదులు, ఎర్రమాద సైదిరెడ్డి, తదితరులున్నారు.



## గ్రామ పంచాయతీసిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి



**ప్రజాపక్షం/మునగాల:** గ్రామ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని, వేతనాలకు బడ్జెట్ కేటాయించి గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో రమేష్ దీన్‌దయాల్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాధకృష్ణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామ పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కనీస వేతనం అమలు చేస్తామని, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని అనేక హామీలు ఇచ్చి వాటిని తుంగలో తొక్కారని అన్నారు. పంచాయతీ సిబ్బందిని కూడా రెండవ పిఆర్‌సి పరిధిలోకి తీసుకరావాలని, కారోబర్ బిల్ కలెక్టర్‌ను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, అర్హులైన సిబ్బందికి ప్రమోషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సిఐటియు జిల్లా కమిటి సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, శ్రామిక మహిళ కన్వీనర్ బండారు గుర్వమ్మ, గ్రామ పంచాయతీ కార్మికులు ఎల్.నాగార్జున, వి.వెంకటేశ్వర్లు, పి.నర్సయ్య, ఎస్, రఘు, ఎం. ముత్తయ్య, సాగర్, ఎస్. నాగరాజు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలను వెంటనే పరిష్కరించాలి



**ప్రజాపక్షం/చివ్వెంల** : ప్రజా సమస్యలను పాలకులు వెంటనే పరిష్కరించాలని లేకుంటే ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు హెచ్చరించారు. బుధవారం చివ్వెంల మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం చివ్వెంల మండల కమిటి ఆధ్వర్యంలో ఆగష్టు 21 నుండి సెప్టెంబర్ 2 వరకు ప్రజా సమస్యలపై నిర్వహించిన సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని చివ్వెంల తహశీల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అనేక సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల మూలంగా మండల వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో వరి, పత్తి, పెసర, కూరగాయలు వంటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. ప్రభుత్వం తక్షణమే ఎకరాకు రూ.30వేలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని చివ్వెంల తహశీల్దార్ ప్రకాష్ రావుకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇట్టమల్ల స్టాలిన్, బొప్పని సులేమాన్, బ్బచలకూర రామ్‌చరణ్, వల్లపుదాసు జానయ్య, కొల్లూరి బాబు పాల్గొన్నారు.

## 5న గణేష్ నిమజ్జనం నిర్వహించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : సూర్యాపేట పట్టణంలో ఈనెల 5వ తేదీన గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని భానుపురి గణేష్ ఉత్సవ కమిటి అధ్యక్షులు అనంతుల కృపాకర్, ప్రధాన కార్యదర్శి రంగరాజు రుక్మారావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పట్టణంలో దాదాపు 450 విగ్రహాలు ఏర్పాటు చేశారని నవరాత్రుల పూజలు 4వ తారీఖుతో ముగుస్తాయన్నారు. కాబట్టి 5వ తేదీ శుక్రవారం గణేష్ నిమజ్జన శోభాయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించి, సూర్యాపేట సద్దుల చెరువులో నిమజ్జనం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భానుపురి గణేష్ ఉత్సవ కమిటి ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, దంతాల రాంబాబు, బైరు వెంకన్న, కార్యదర్శి గండూరి రమేష్, భువనగిరి సృజన్, కారింగుల ఉపేందర్, విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు చేకూరి కృష్ణ, కోడి లింగయ్య, వెంకన్న, మహంకాళి సోమయ్య, బైరు విజయకృష్ణ పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్న అన్నదానం గొప్పది



**ప్రజాపక్షం/చండూరుః** గణనాథుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. చండూరు మున్సిపాలిటీలోని 1వ వార్డులో నవయుగ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద మహాఅన్న ప్రసాద వితరణను బిజెపి మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ దంపతులు నిర్వహించారు. ఈకార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి కాసాల జనార్ధన్‌రెడ్డి, జిల్లా కైన్సిల్ సభ్యుడు భూతరాజు శ్రీహరి, నాయకులు అన్నెపర్తి యాదగిరి, బోడ ఆంజనేయులు , తడుకమళ్ల శ్రీధర్ , సోమ శంకర్ , ఆవుల అశోక్, కల్లెట్ల శంకర్ , దోటి నరేష్, దోటి నవీన్, నవయుగ యూత్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



## అర్హులకు ఇండ్లు, రేషన్ కార్డులు

**ప్రజాపక్షం/చివ్వెంల** : అర్హులైన వారందరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తుందని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మాపురం, పాండ్యానాయక్‌తండ, బులాకితండ, జెండాబావుసింగ్ తండ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ముప్పని స్వాతి, కొమ్ము బక్కయ్య, ధరవాత్ సంధ్యలతోపాటు పలువురు లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్‌కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, పట్టణ అధ్యక్షులు యండి అంజద్ అలీ, పిసిసి ఎస్‌సి సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ళ రమేష్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ నాయుడు, శ్రీదండు మైసమ్మ దేవస్థాన ట్రస్టు చైర్మన్ తంగెళ్ళ కరుణాకర్ రెడ్డి, డిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్న మధుకర్ పాల్గొన్నారు.

## కోదాడలో అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలో అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ మురుగునీరు, అంతర్గత రోడ్ల సమస్యలతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముల్కలపల్లి రాములు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పట్టణ కమిటి ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ నగర్‌లో సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్గత రోడ్లు దెబ్బతిని మురుగునీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మురుగునీటిలో దోమలు చేరి ప్రజలను అనారోగ్య పాలు చేస్తున్నాయని అన్నారు. మున్సిపాలిటి అధికారులు కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరావు, మిట్టగణుపుల ముత్యాలు, దాసరి శ్రీను, నక్క గోపి, నారదాసు శ్రీనివాస్, దాసరి రమణ, లక్ష్మి నర్సమ్మ, పద్మ, కోటమ్మ, మధు, నర్సింహారావు, జోసెఫ్, నవీన్ పాల్గొన్నారు

## జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకునేలా ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** ఈనెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా పరిష్కార మార్గం చూపాలని పోలీసు అధికారులతో జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష అన్నారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు, న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లోక్‌అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవడానికి కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పీపీ అవినాష్, సీఐలు వెంకటేశ్వర్లు, వెంకటేష్, ఎస్ఐలు నాగరాజు, యుగేందర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/చిట్యాల:** ప్రీమియం చిక్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉద్యోగికి సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులంతా కలిసి ఒక రోజు వేతనాన్ని మృతుడి కుటుంబానికి బుధవారం అందజేశారు. నల్లగొండ జిల్లా మునుగోడు మండలం ఊకొండి గ్రామానికి చెందిన బింగి మత్స్యగిరి సంస్థలో సూపర్ వైజర్గా పనిచేస్తూ గత నెల 25న రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులంతా కలిసి తమ ఒక్క రోజు వేతనం రూ. 1,57,167లను చెక్కు రూపంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ రీజినల్ హెడ్ జానశేఖర్, డాక్టర్ అజయ్, సామ్రాట్, చిట్యాల బ్రాంచ్ మేనేజర్ శ్రీశైలం, అకౌంటెంట్ అశోక్ కుమార్, సిబ్బంది శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాలు ఇవ్వాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట (పెన్‌పహాడ్) :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయితీ కార్మికులకు కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయితీ వర్కర్స్ ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులకు నాటి తెలంగాణ ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్ అని ముద్దు పేరుపెట్టి ఒకే కార్మికుడితో అన్ని రకాలు పనులు చేయిస్తూ వెట్టి చాకిరి చేయిస్తుందని విమర్శించారు. నాయకులు ధనియాకుల శ్రీనువాస్, ధనియాకుల శ్రీకాంత్, నకిరేకంటి నర్సయ్య, రణపంగి వెంకన్న, నరేష్ పాల్గొన్నారు.

## సాగర్‌కు చేరిన బైక్ యాత్ర

**ప్రజాపక్షం/నందికొండ:** గిన్నిస్ బుక్ లో చోటు కోసం ఓ వ్యక్తి ద్విచక్ర వాహనం మీద యాత్ర చేస్తూ బుధవారం నాగార్జునసాగర్ చేరు కున్నారు.కర్ణాటకలోని బెంగళూర్ కు చెంది దివాకర్ రెడ్డి దేశంలోని 28 రాష్ట్రాలు,8 కేంద్రపాలిత ప్రాంతాలు సుమారు 806 జిల్లాల మీదుగా రెండేళ్ల పాటు రెండు లక్షల కిలోమీటర్ల యాత్రకు సిద్దపడ్డాడు. ఈ సందర్భంగా ఆయన బుధవారం "ప్రజాపక్షం" దినపత్రికతో మాట్లాడుతూ 2023, నవంబర్ 1న బెంగుళూర్ లో ప్రారంభమైనతన యాత్ర ఉత్తర భారతదేశంలో అతిగా దక్షిణ భారతదేశంలో కొన్ని ప్రాంతాలను 675 రోజుల్లో18 రాష్ట్రాలు, 5 కేంద్రపాలిత ప్రాంతాల మీదుగా 89 వేల కిలోమీటర్లు ప్రయాణించి బుధవారం ఉదయం నాగార్జునసాగర్ లోని హిల్ కాలనీకి చెరుకోవటం జరిగిందని ఒకే దేశంలో అత్యధిక దూరం ప్రయాణించిన వ్యక్తిగా చరిత్ర సృష్టించి గిన్నిస్ రికార్డు పొందాలన్నది తన ఆశయంగా చెప్పుకొచ్చారు.




## సైబర్ మోసగాళ్ళతో జాగ్రత్తగా ఉండాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సైబర్ మోసగాళ్ళతో జాగ్రత్తగా ఉండాలని, ప్రతి ఒక్కరు సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా పోలీసు సైబర్ సెక్యూరిటి విభాగం ఇన్‌స్పెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. బుధవారం సైబర్ జాగ్రోక్త్ దివాస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ మోసాలపట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ వారియర్స్‌గా పనిచేసి, చుట్టుపక్కల ఉన్న పెద్దలకు అవగాహన కల్పించాలని కోరారు. సైబర్ నేరగాళ్లు సాంకేతికం ఉపయోగించి వినియోగదారులకు బహుమతుల రూపంలో, లోన్ల రూపంలో, పార్ట్‌టైం ఉద్యోగాల పేరుతో ఆశ చూపుతూ పలు రకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. నకిలీ ఆర్‌టిఏ ఈ చాలన్ పేరుతో మోసాలు చేస్తున్నారని, ఫేక్ ప్రొఫైల్ స్కానర్లను పెట్టి మోసం చేస్తున్నారని తెలిపారు. కస్టమర్ కేర్ పేరుతో, డిజిటల్ అరెస్టుల పేరుతో వివిధ రూపాలలో మోసాలకు పాల్పడుతున్నందున విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముత్యాలరాజు, సైబర్ సెక్యూరిటి సెల్ సిబ్బంది మహేష్, సైదులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన జానారెడ్డి

**ప్రజాపక్షం/హాలియా:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మందడి అంజిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటుని మాజీ సీఎల్పి నాయకుడు కుందూరు జానారెడ్డి అన్నారు. మండలంలోని రామడుగు గ్రామానికి చెందిన మందడి అంజిరెడ్డి అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జానారెడ్డి అంజిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన మృతదేహం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వీరాభిమానిగా పార్టీలో ముఖ్య కార్యకర్తగా వ్యవహరిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన అంజిరెడ్డి మృతి బాధాకరమని ఇది పార్టీకి తీరని లోటని చెప్పారు. అంజిరెడ్డి కుటుంబానికి తాము అన్ని వేల వెన్నంటి ఉంటామని మృతిని కుమారుడు మందడి సుధాకర్



రెడ్డికి భరోసా ఇచ్చారు. ఆయన వెంట పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పదమూడు నారాయణ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు తదితరులు ఉన్నారు.



## ఎరువుల కోసం రైతుల కష్టాలు

**ప్రజాపక్షం/ వేములపల్లి:** మండలంలోని సుమారు11గ్రామాల రైతులు యూరియా కోసం ప్రతిరోజు పడిగాపులు కాస్తున్న సంఘటన వేములపల్లి మండల కేంద్రంలో దర్శనమిస్తుంది పది రోజుల క్రితం పేరు రాయించుకున్న ఇంకాయూరియా అందలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. వేసిన పొలాలు వేపుగా ఎదిగి యూరియా లేక పొలం పచ్చబడట్లేదని మరోపక్క వేసిన పంట ఎండిపోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. యూరియా కోసం తెల్లవారుజామునవచ్చి తిండి తిప్పలు లేక సాయంత్రం అయినప్పటికీ తింటానికి బయటకు పోతే వచ్చిన సీరియల్ తప్పుతుందేమోనని భయంతో పడిగాపులు కాస్తున్నారు. తిండి లేక కొంతమంది కళ్ళు తిరిగి పడిపోయిన పట్టించుకునే దిక్కు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యూరియాను రైతులకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.

## గణనాథుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలోని కాన్వాసింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి బుధవారం కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాన్వాసింగ్ వారు ఏర్పాటు చేసిన అన్నదానం, లడ్డువేలం పాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చింత కవితారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఎస్కె నయీం, కాన్వాసింగ్ అసోసియేషన్ నాయకులు గట్ల కోటేశ్వరరావు, కర్ల సుందర్‌బాబు, సుంకర అభిదర్‌నాయుడు, గడ్డం లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చండూరు:** గణనాథుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పుల్లెంల గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ టాం రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొబ్బల సంధ్యారాణి మురళిమనోహర్ రెడ్డి, గుండెబోయిన దిలీప్‌మానస, బిజెవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, సభ్యులు ముక్కముల రాజు, కొడతం కిరణ్ రెడ్డి, ముక్కముల సైదులు , రాజు, రాకేష్, సురేష్, బోయపల్లి విష్ణు , వెంకట్‌తేజ ,మణి పాల్గొన్నారు.





## గణేష్ నవరాత్రులతో ప్రజల్లో భక్తిభావం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** గణేష్ నవరాత్రుల ద్వారా ప్రజల్లో, ముఖ్యంగా యువతలో భక్తిభావం పెంపొందుతుందని మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్‌రావులతో కలిసి పట్టణంలోని 8, 9, 19వ వార్డులలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక నాయకులు ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు గుండగాని జానీ గౌడ్, మాజీ కౌన్సిలర్ అనుములపూరి రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకారపు పరిపూర్ణచారిలు నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సలిగంటి వీరేంద్ర, ఎండి అబీద్, చల్లమల్ల నరసింహ, పగిళ్ళ సుసింధర్ రెడ్డి, పలస మల్సూర్ గౌడ్, రంగినేని లక్ష్మణరావు, పేర్వాల లక్ష్మణరావు, భూతం సాగర్ పాల్గొన్నారు.

## విశ్రాంత తహసీల్దార్ నాగయ్యకు సన్మానం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విశ్రాంత తహసీల్దార్ దైద నాగయ్యను పట్టణంలోని ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు మాడుగుల శ్రీనివాస్, చిన్నపంగు గోపయ్యలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైద నాగయ్య తహసీల్దార్గా వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహించి ప్రజల మన్ననలను పొందారని, ఆయన సేవలను కొనియాడారు. ఇటీవల సామాజిక సేవా సంస్థ హైద్రాబాద్ వారు నాగయ్యకు అవార్డు అందించి సత్కరించడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, కోడిరెక్క మట్టయ్య, పరంగి మంగమ్మ, బూరుగు వెంకులు, బొప్పని నగేష్, దైద ప్రేమ్‌కుమార్, కిరణ్‌కుమార్, దాసు, గుడిసె దుర్గాప్రసాద్, జోసెఫ్, తులసీరాం, సుధాకర్ పాల్గొన్నారు.

## నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలో నెలకొల్పినటువంటి వినాయక నిమజ్జనములను గణేష్ ఉత్సవ కమిటిలు ప్రశాంతంగా జరుపుకోవాలని కొండమల్లేపల్లి సిఐ నవీన్‌కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్‌లు అన్నారు. మంగళవారం రాత్రి వారు జేబి కాలనీలో నెలకొల్పిన వినాయకున్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ, ప్రసాదాలు తీసుకున్నారు. ఉత్సవ కమిటి సభ్యులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బూర్గు హరి, చెట్లపల్లి శ్రీనివాస్, ఊరే నరేష్, గౌరు వెంకటేశ్వర్లు, నామిని దేవేందర్‌స్వామి, కల్లు రాజేందర్‌రెడ్డి, రాఘవులు, దొడ్డి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో సమావేశం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ పథకం సిబ్బందితో స్తానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏపీడీవో రాములు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు, పనుల జాతర, వన మహోత్సవం పనులపై సమీక్షించారు. ఏఈ పీఆర్, ఏఈ హౌజిం గ్, ఎంపీవో, ఏపీవో, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## మాజీ జెడ్పిటిసి కుటుంబాన్ని పరామర్శ

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మాజీ జెడ్పిటిసి సభ్యులు చీర్ల రాజేశ్వర్ యాదవ్ మాతృమూర్తి అనారోగ్యంతో మంగళవారం మరణించారు. విషయం తెలుసుకున్న ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వారి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్, మహిళా అధ్యక్షురాలు సునీత, చీర సత్యనారాయణ, రామిడి రాంరెడ్డి, రాజ మల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రామస్వామి, కృష్ణారెడ్డి, రాజు నాయక్, మొలుగు బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సెమినార్ నిర్వాహణ



**ప్రజాపక్షం/చండూరు:** చండూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి క్వాంటం యుగం ప్రయోజనాలు సమస్యలపై మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు , విద్యార్థులు సెమినార్ లో పాల్గొన్నారు. ఈ అంశంపై విద్యార్థులకు ఉపన్యాసాలు ,ప్రదర్శన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ప్రథమ ద్వితీయ బహుమతులు జడ్‌పిహెచ్ ఎస్ బోడంగిపర్తి, తృతీయ బహుమతి జడ్‌పిహెచ్‌ఎస్ పుల్లెంల పాఠశాల సాధించడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ సుధాకర్‌రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వర్‌రెడ్డి, ఆర్ సరస్వతి అభినందించారు. ఈకార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు కళ్లెం వెంకట్‌రెడ్డి, ఎస్. విజయలక్ష్మి ఆంజనేయులు ,శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/చండూరు:** కళ్యాణ లక్ష్మీ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ అన్నారు. బుధవారం చండూరు తహసీల్దార్ కార్యాలయంలో మండలానికి చెందిన 39మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ చెక్కులను తహసీల్దార్ చంద్రశేఖర్ తో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి, కాంగ్రేస్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం , కాంగ్రేస్ నాయకులు కోడి శ్రీనివాసులు ,ఎఎంసి డైరెక్టర్స్ నల్పరాజు రామలింగయ్య పాల్గొన్నారు.



## గణితంలో పట్టు సాధించి శాస్త్రవేత్తలుగా ఎదగాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించిన అబాకస్ కాంపిటీషన్లో కేంద్రీయ విద్యాలయం విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో బహుమతులు రావడం సంతోషకరమని కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అన్నారు. బుధవారం పట్టణంలోని కేంద్రీయ విద్యాలయంలో పిల్లలకు ట్రోఫీలు సర్టిఫికెట్లు బహుకరించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు గణితంలో పట్టు సాధించి శాస్త్రవేత్తలుగా ఎదగాలని అబాకస్ అందుకు బాగా దోహదపడుతుందని పేర్కొన్నారు. అబాకస్ ద్వారా విద్యార్థులు గణిత నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 66 ఇన్స్టిట్యూట్ ల నుంచి 3200 మంది విద్యార్థులు పాల్గొనగా నల్లగొండలోని కేంద్రీయ విద్యాలయం విద్యార్థిని మనుశ్రికి రాష్ట్ర స్థాయిలో థర్డ్ విన్నర్ ట్రోఫీ,అభిజ్ఞకు కన్సోలేషన్ ట్రోఫీ రావడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిప్ అబాకస్ నల్లగొండ హెడ్ పి భవాని, స్కూలు ఉపాధ్యాయ బృందం, పేరెంట్స్ ఎస్ ఆంజనేయులు,మనుశ్రీ,అభిజ్ఞ ,యువిన్ రెడ్డి పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను బద్నాం చేయాలనే కుట్ర




**ప్రజాపక్షం/ రామన్నపేట:** తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్‌ను బద్నాం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో స్థానిక సుభాష్ సెంటర్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రభుత్వానికి జ్ఞానోదయం రావాలని వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, నాయకులు బొక్క మాధవరెడ్డి, సాల్వేరు అశోక్, సుధీర్‌బాబు, దోమల సతీష్, ఆమీర్, స్వామి, యాదయ్య, బలరాం, రమేష్, సంతోష్, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహా, రాము, అల్లయ్య, లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కో-ఆర్డినేటర్స్ కీలకం




**ప్రజాపక్షం/మోటకొండూర్ :** ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌లు కీలక పాత్ర పోషించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఆయన బుదవారం యాదగిరి గుట్ట నివాసంలో ఆలేరు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోకో ఆర్డినేటర్ ఆలేటి ఉమేష్, మోటకొండూరు మండల యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కొల్లూరి హరిబాబు, కోకో ఆర్డినేటర్ గువ్వ మహేష్ లకు నియామక పత్రాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. మాపై నమ్మకం ఉంచి మాకు యువజన కాంగ్రెస్‌లో పదవులు ఇచ్చినందుకు బీర్ల ఐలన్నకు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివచరణ్ రెడ్డి ఆలేరు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ కిరణ్, మోటకొండూరు మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జూకంటి మధులకు ఆలేటి ఉమేష్, కొల్లూరి హరిబాబు, గువ్వ మహేష్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

## పెరిక గోపాల్ సేవలు మరువలేనివి

### మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మాజీ డిసిసి అధ్యక్షులు పెరిక గోపాల్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎనలేని సేవలందించారని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పెరిక గోపాల్ 23వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ప్రకాశం బజార్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి భూపాల్ రెడ్డి హాజరై పెరిక గోపాల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిక గోపాల్ దళిత గిరిజనుల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడేవారని ప్రతి ఒక్కరు గోపాల్ ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. వారు లేని లోటు పేద ప్రజలకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి,ఎస్‌టి కమిషన్ సభ్యులు జిల్లా శంకర్,తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిషోర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, పెరిక కరుణ్ జయరాజ్, మాజీ కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, రావుల శ్రీనివాస్ రెడ్డి,కత్తుల కోటి, భువనగిరి దేవేందర్,జమాల్ ఖాద్రి,చింత ముత్యాలు రావు, కత్తుల జగన్, తదితరులు ఉన్నారు.





## దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

**ప్రజాపక్షం/యాదాద్రి :** భూ భారతి రెవిన్యూ సదస్సులో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలన్నారు.

## గ్రాభివృద్ధిపై జనరల్ బాడీ సమావేశం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని సిరిపురం గ్రామంలో బుధవారం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు సిరిగిరెడ్డి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించి స్థానిక ఎన్నికలు, గ్రామాభివృద్ధిపై విస్తృత చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పలు అభివృద్ధి పనులను, గ్రామంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఏకగ్రీవంగా తీర్మాణించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు పున్నా జగన్మోహన్, అప్పం రామేశ్వరం, అప్పం లక్ష్మీ నర్సి, కట్టా దశరధరెడ్డి, గంజి సత్యనారాయణ, కూనూరు రమేష్, దాసిరెడ్డి వెంకన్న, మామిడి పెంటయ్య, సుక్క శ్రవణ్‌కుమార్, గోపాల్‌రెడ్డి, అమరేందర్, రమేష్, మధుసూదన్‌రెడ్డి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆటలతో ఆలోచన విధానం మెరుగు



**ప్రజాపక్షం/వేములపల్లి:** 2025 క్రీడా దినోత్సవాల్లో భాగంగా మండలంలోని మోడల్ స్కూల్ లో బుధవారం మండల స్థాయి ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐడి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ఆటలతో ఆలోచన విధానం మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్ నాయక్,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ దీనా సుజాత, వేములపల్లి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, జిల్లా పరిషత్ శెట్టిపాలెం ప్రదానోపద్యాయులు సత్యనారాయణ, మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్, మండలంలోని వివిధ పాఠశాలల పిఈటిలు వెంకటరెడ్డి, దేవేందర్ రెడ్డి, అనిల్ కుమార్, సుమన్, పుల్లయ్య, వసీం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణేష్ యూత్ సభ్యులకు విరాళం



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో కెనరా బ్యాంకు వద్ద గల గణేష్ యూత్ సభ్యులకు రూ.5000 డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి విరాళం అందజేశారు. గణేష్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన అనదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, గణేష్ యూత్ సభ్యులు జాడ నవీన్, చిలకమర్రి శ్రీను, రెబ్బాస్ నరేష్, బుర్ర శ్రీకర్, తుమ్మల మురళి, నరసింహచారి, సాయిబాబ, బుర్ర మల్లేశం, రాజు, బత్తిని నాగేష్ పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి కళోత్సవ్‌లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/గుండాల;** మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి కళోత్సవ్ 2025 పోటీల్లో గుండాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో బహుమతులను సాధించారు. థియేటర్ ప్లే విభాగంలో ప్రగతి, అభినయశ్రీ, నవ్య, రోజా, మనీషాలు, నృత్య విభాగంలో దుర్గమణి, సాగరిక, విజువల్ ఆర్ట్ విభాగంలో సాత్విక, అర్చనలు ప్రథమ బహుమతులను, చిత్రలేఖనంలో వెన్నెల ద్వితీయ బహుమతిని సాధించారు. విద్యార్థులను వారికి సహకరించిన ఉపాధ్యాయులు బీబీజాన్, గిరిజలను బుధవారం పాఠశాల ప్రిన్సిపాల్ రాము, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రాజెక్టు అధికారులు



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ ప్రాజెక్టు పర్యవేక్షక ఇంజనీర్ మల్లికార్జునరావు,కార్యనిర్వాహక ఇంజనీర్ సీతారామ్‌లు బుధవారం స్థానిక ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి,మాజీ జెడ్పీటిసి లింగారెడ్డిని, తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.తమకు పదోన్నతులు లభించిన తర్వాత మొదటిసారి వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగిందని అన్నారు. తమకు పదోన్నతులు రావడం అభినందనీయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన కార్యనిర్వాహక ఇంజనీర్‌గా పదవీ బాధ్యతలు

**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జున సాగర్ ప్రాజెక్టు నూతన కార్య నిర్వహక ఇంజనీరుగా సీతారామ్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో మిర్యాలగూడలో ఉప కార్యనిర్వాహక ఇంజనీరుగా పనిచేసిన ఆయ న కార్యనిర్వాహక ఇంజనీరుగా పదోన్నతితో బదిలీపై నాగార్జునసాగర్ కు వచ్చారు.గతంలో కార్యనిర్వాహక ఇంజనీరుగా పనిచేసిన మల్లికార్జునరావుకు పర్యవేక్షక ఇంజనీర్ గా పదోన్నతి రావటంతో ఆ స్థానం ఖాళీగా మరింది దీనితో నూతన కార్య నిర్వాహక ఇంజనీరుగా సీతారాం బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు సిబ్బంది వారికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# మండల స్థాయి టిఎల్‌ఎం మేళా



**ప్రజాపక్షం/గుండాల;** పాఠశాల విద్యలో ఎఫ్ఎల్ఎన్ మేళా కార్యక్రమంలో భాగంగా బుధవారం గుండాల మండల కేంద్రంలోని పిఎస్ అండ్ యూపిఎస్ పాఠశాలలోని ఉపాధ్యాయులకు టిఎల్‌ఎం మేళా నిర్వహించారు. ఈ టిఎల్‌ఎం మేళాను మండల విద్యాధికారి మన్నే అగ్గిరాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపిడివో దేవేందర్‌రావు, ఎస్ఐ తేజంరెడ్డి, జెడ్పిహెచ్ఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రకళలు హాజరై టిఎల్‌ఎం ప్రదర్శనలు చూసి అభినందించారు. అనంతరం ఎంఈవో మాట్లాడుతూ ఈ మేళాలో ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించే సమయంలో బోధనోపకరణములు, సులభతరమైన,ఆకర్షనీయమైన, సృజనాత్మకమైనటువంటి టిఎల్‌ఎంలను తయారు చేసి విద్యార్థులకు చూపించారు. ఈ టిఎల్‌ఎంల ద్వారా విద్యార్థులు సులభమైన పద్దతులలో విద్యను నేర్చుకునేందుకు వీలు కలుగడంతో పాటు మంచి ఫలితాలను రాబట్టోచని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎఫ్ఎల్ఎన్ మండల ఆర్‌పిలు జంపాల రాజు, నరేష్, సిఆర్‌పిలు లింగయ్య, లింగం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతిభ కలిగిన క్రీడాకారులను తయారు చేయాలి



**ప్రజా పక్షం/ తిరుమలగిరి సాగర్ :** ప్రతిభ కలిగిన క్రీడాకారులను తయారు చేయాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశంలో తిరుమలగిరి సాగర్ మండల విద్యాధికారి కే శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గస్థాయి స్కూల్ గేమ్స్ ఫడరేషన్ ఆటలలో మంచి ప్రతిభా కలిగిన క్రీడాకారులను తయారు చేయాలని తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నియోజకవర్గస్థాయి పాటల పోటీల, వ్యాయామ ఉపాధ్యాయుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆటల పోటీలను ఎటువంటి పక్షపాత వైఖరి అవలంభించకుండా ప్రతిభ కలిగిన క్రీడాకారులను తయారు చేయాలని కోరారు. క్రీడాకారులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఆటల పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. నల్లగొండ జిల్లా స్కూల్ గేమ్స్ ఫడరేషన్ కార్యదర్శి విమల మాట్లాడుతూ క్రీడాకారుల సెలక్షన్స్ లో నిష్పక్షపాతంగా సెలక్టర్లు వ్యవహరించాలని తెలిపారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ డివిజన్ మాజీ హెచ్ఎఫ్ సెక్రటరీ కోడుమూరు వెంకటరామిరెడ్డి,మాజీ డివిజన్ ఎజిఎఫ్ సెక్రటరీ శ్రీమతి శోభారాణి, నారాయణరెడ్డి, యుగంధర్ రెడ్డి ,వెంకట్ రెడ్డి , కరుణాకర్ రెడ్డి, శ్యామలాదేవి తదితర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** సొంత నియోజయవర్గంలో రైతులకు యూరియా అందించడంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విఫలం అయ్యారని బిజెపి రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కోసం రైతులు రోజుల తరబడి దుకాణాల దగ్గర అరిగోసపడుతున్నా కనీసం పట్టించుకున్న పాపానపోలేదన్నారు. క్షేత్రస్థాయిలో రైతులు ఇబ్బందులు పడుతుంటే మంత్రులు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.నల్లగొండలోని దేవరకొండ రోడ్డులో ఉన్న శ్రీవేంకటేశ్వర ఎరువుల దుకాణం దగ్గర అన్నదాతలతో కలిసి పిల్లి రామరాజు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజు అన్నదాతలు యూరియా కోసం రోడ్డెక్కె పరిస్థితి వచ్చిందన్నారు. వానాకాలం సాగు ఎంత అవుతుందో ప్రభుత్వం దగ్గర లెక్కలు ఉన్నా, దానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం నుంచి యూరియాను తెప్పించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యింది. గతంతో బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి కచ్చితమైన సాగు లెక్కలు చెప్పడంతో అందుకు అవసరమైన యూరియాను సకాలంలో అందించింది. రైతుల బాధలు పట్టించుకోని కాంగ్రెస్ పార్టీకి, రైతు వ్యతిరేక హస్తం పార్టీకి స్థానిక సంస్థల్లో తగిన బుద్ధి చెప్పాలి అని ప్రజలకు పిలుపునిచ్చారు.

## శోభాయాత్ర శాంతియుతంగా నిర్వహించాలి : ఎస్‌పి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** గణేష్ నవరాత్రి ఉత్సవాలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి శోభ యాత్ర ప్రారంభించిన జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ జిల్లా పోలీస్ కార్యాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ రోజు గణనాధుని నిమజ్జన శోభాయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్‌పి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలో గణేష్ శోభాయాత్ర శాంతియుతంగా కుల మతాలకు అతీతంగా సోదరభావంతో ఘనంగా నిర్వహించుకావాలని అన్నారు.శోభ యాత్రకు పోలీస్ శాఖ పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందనీ తెలిపారు.జిల్లా ప్రజలు, యువత పోలీస్ వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి రమేష్, యస్బి డిఎస్‌పి మల్లారెడ్డి నల్లగొండ డిఎస్‌పి శివరాం రెడ్డి, ఏఓ శ్రీనివాసులు,సిఐలు రాఘవ రావు,రాము,రాజశేఖర్ రెడ్డి,మహా లక్ష్మయ్య,కరుణాకర్, ఆర్.ఐలు సంతోష్, సూరప్ప నాయుడు, శ్రీను,నరసింహ,ఎస్.ఐలు సైదులు పాల్గొన్నారు.

## మల్లికార్జునచారికి కీర్తి పురస్కారం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నల్లగొండ పట్టణానికి చెందిన ప్రముఖ కవి డాక్టర్ చింతోజు మల్లికార్జున చారికి తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం అందజేశారు. బుధవారం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో తెలుగు సాహిత్యానికి విశిష్ట సేవలు అందించినందుకు గాను తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానంద రావు చేతుల మీదుగా కీర్తి పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున చారిని నల్లగొండకు చెందిన సాహితీవేత్తలు మేరెడ్డి యాదగిరి రెడ్డి,డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, పెరుమాళ్ళ ఆనంద్, వేణు సంకోజు, డాక్టర్ సాగర్ల సత్తయ్య, కనకటి రామకృష్ణ, శీలం భద్రయ్య , దర్శనం అంజయ్య తదితరులు అభినందించారు.

## వినాయకుడి అనుగ్రహం పొందాలి



**ప్రజాపక్షం/చందంపేట;** ప్రతి ఒక్కరు వినాయకుని అనుగ్రహం పొందాలని, విఘ్నాలను తొలగించి, ప్రజలందరికి విఘ్నేశ్వరుడు విజయాలను అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపిపి పల్లా నర్సింహారెడ్డి, పిఏసిఎస్ చిత్రియాల చైర్మన్, టిపిసిసి సభ్యులు జాలే నర్సింహారెడ్డిలు అన్నారు. బుధవారం చిత్రియాల గ్రామంలో కొలువదీరిన విఘ్నేశ్వరుని వద్ద ఆ గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొని భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పార్వతి, గ్రామశాఖ అధ్యక్షులు వెంకటయ్య, ఉప సర్పంచ్ యాదయ్య, అంకులు, తిరుపతిరెడ్డి, వెంకన్న, రవి, బలరాం, గణేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## యువత భక్తి భావంతో మెలగాలి



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** మండలం పరిధిలోని ఏ పి లింగోటంలో పైల్వాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాలలో భాగంగా అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. మంగళవారం రాత్రి నిర్వహించిన ఈ కార్యక్రమం కు ఎస్ఐ క్రాంతి కుమార్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ చెడు అలవాట్లు కు బానిస కాకుండా భక్తి భావాన్ని పెంచుకోవాలని, ఆధ్యాత్మికతను అలవాటు చేసుకోవాలని కోరారు. అన్నదానం వితరణ కార్యక్రమానికి సహకరించిన పంతంగి వెంకటయ్య, తండ సైదులు కి ప్రత్యేక ధన్యవాదాలు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గడ్డం పశుపతి (చెరువుగట్టు మాజీ ధర్మక), ఉగ్గపల్లి ఆంజనేయులు, డెక్కన్ సైదులు, గద్దగూటి యాదగిరి, డెంకెన్ని చంద్రశేఖర్, ఓరుగంటి మహేష్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పటణంలోని కాకతీయ నగర్ కాలనీ లో బుధవారం గణపతి పూజలో పాల్గొన్న కాకతీయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సాంస్కృతిక కార్యదర్శి జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కవి రచయిత పున్నమి అంజయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన రచించిన భక్తి గీతాలను ఆలపించారు.



# నల్లగొండ ఓటర్ తుది జాబితా విడుదల

## 869 గ్రామపంచాయతీలు, 7494 పోలింగ్ కేంద్రాలు, ,1073506 మంది ఓటర్లు

**ప్రజా పక్షం/నల్లగొండ:** గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా జిల్లాలో ఉన్న తుది ఓటర్ జాబితాను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ప్రకటించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశం మేరకు గత ఆగస్టు నెల 28వ తేదీ న సంబంధిత ఎంపిడిఓల ద్వారా మండల కేంద్రాలు, గ్రామపంచాయతీలు,వార్డుల వారిగా పోలింగ్ కేంద్రాల ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురించడం జరిగింది. ఈ ముసాయిదా ఓటర్ జాబితా, పోలీస్ కేంద్రాల జాబితా పై రాజకీయ పార్టీల నుండి అభ్యంతరాలను 28నుండి 30వరకు సమర్పించవచ్చని ఆదేశాలు జారి చేశారు.అయితే 31వ తేదీ వరకు వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి మంగళవారం తుది జాబితాను ప్రకటించారు.జిల్లాలో 33 మండలాలలో 869 గ్రామపంచాయతీలలో 7494 పోలింగ్ కేంద్రాలు గా ప్రకటించగా 10లక్షల 73వేల 506 ఓటర్‌లు ఉన్నారు.అందులో స్త్రీలు 5లక్షల860, పురుషులు 5లక్షల42వేల 589తో పాటు థర్డ్ జెండర్ 57 ఓటర్లుగా గుర్తిస్తూ తుది చెబుతాను విడుదల చేశారు.

| | గ్రామపంచాయతీ, | పోలింగ్ స్టేషన్‌లు, | పురుషులు, | స్త్రీలు, | ఇతరులు | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| 1,అడవిదేవులపల్లి : | 13 | 108 | 7340 | 7334 | 0 | 14674 |
| 2,హాలియా : | 24 | 202 | 11588 | 12207 | 1 | 23796 |
| 3,చందంపేట : | 30 | 250 | 15768 | 14910 | 1 | 30679 |
| 4,చందూర్ : | 19 | 166 | 12137 | 12186 | 0 | 24323 |
| 5,చింతపల్లి : | 36 | 294 | 22418 | 22633 | 3 | 45054 |
| 6,చిట్యాల: | 18 | 180 | 17760 | 17975 | 0 | 35735 |
| 7, దామరచర్ల: | 35 | 302 | 20179 | 20732 | 3 | 40914 |
| 8, దేవరకొండ: | 41 | 316 | 17909 | 17806 | 1 | 35716 |
| 9,గట్టుప్పల్ : | 07 | 68 | 7832 | 7785 | 0 | 15617 |
| 10,గుడిపల్లి: | 12 | 104 | 6066 | 6205 | 0 | 12271 |
| 11గుండ్లపల్లి(డిండి): | 39 | 326 | 20660 | 20863 | 2 | 41525 |
| 12,గుర్రంపోడు: | 38 | 314 | 18947 | 19623 | 1 | 38571 |
| 13,కనగల్: | 31 | 262 | 18313 | 18579 | 0 | 36892 |
| 14,కట్టంగూర్: | 22 | 206 | 18565 | 18797 | 0 | 37362 |
| 15 కేతేపల్లి: | 16 | 160 | 15136 | 15947 | 1 | 31084 |
| 16,కొండమల్లేపల్లి: | 27 | 216 | 14992 | 14604 | 3 | 29599 |
| 17, మాడుగులపల్లి: | 28 | 238 | 14837 | 15686 | 0 | 30523 |
| 18,మర్రిగూడ: | 18 | 170 | 15146 | 15639 | 0 | 30785 |
| 19,మిర్యాలగూడ: | 46 | 394 | 27130 | 28042 | 8 | 55180 |
| 20,మునుగోడు: | 28 | 244 | 18990 | 19048 | 0 | 38038 |
| 21, నకిరేకల్: | 17 | 160 | 13283 | 13558 | 2 | 26843 |
| 22,నల్లగొండ: | 31 | 270 | 19167 | 20064 | 0 | 39231 |
| 23,నాంపల్లి : | 32 | 76 | 17886 | 18524 | 1 | 36411 |
| 24,నార్కెట్‌పల్లి : | 29 | 262 | 21508 | 22263 | 1 | 43772 |
| 25,నేరేడుగొమ్ము: | 21 | 170 | 10304 | 9955 | 3 | 20262 |
| 26,నిడమనూరు : | 29 | 256 | 17516 | 18577 | 1 | 36094 |
| 27,పెద్దఅడిశెర్లపల్లి : | 25 | 216 | 13848 | 13790 | 6 | 27644 |
| 28,పెద్దవూర : | 28 | 244 | 16921 | 17564 | 9 | 34494 |
| 29,శాలిగౌరారం: | 24 | 230 | 19937 | 20448 | 3 | 40388 |
| 30,తిప్పర్తి: | 26 | 216 | 13467 | 14221 | 0 | 27688 |
| 31,త్రిపురారం: | 32 | 270 | 17963 | 18732 | 3 | 36698 |
| 32,తిరుమలగిరిసాగర్: | 35 | 288 | 17381 | 17690 | 4 | 35075 |
| 33,వేములపల్లి : | 12 | 116 | 9966 | 10602 | 0 | 20568 |
| మొత్తం: | 869 | 7494 | 530860 | 542589 | 57 | 1073506 |

# అక్రమ అరెస్టులను ఖండించండి

**ప్రజాపక్షం/దమ్మపేటః** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చంద్రుగొండ వస్తున్న సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు పందురి వీరబాబు, సిపిఎం నాయకులు పిట్టల అర్జున్, సిఐటియు నాయకులు కొప్పుల శ్రీనివాస్, గౌరెపాటి బసవయ్య, ప్రజా సంఘాల నాయకులను అక్రమంగా ముందస్తుగా అరెస్టు చేయటాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము ఖండించారు. బుధవారం దమ్మపేట పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో రాము మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై మాట్లాడుతున్న నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయటం హేమమైన చర్య అని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఈ హామీలు అమలు చేయకపోవడమే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల ముందుకు రావాలంటే భయపడుతుందని, అందులో భాగమే ఈ ముందస్తు అరెస్టులని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. ఈ అక్రమ అరెస్టును ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని, అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు, నాయకులు కేసరి వెంకటేష్, గంగాధర నాగమణి, జుంజునూరి ముక్తేశ్వరి, జుంజునూరి నాగరాజు పాల్గొన్నారు.

# రాత పుస్తకాల వితరణ ప్రారంభం

**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు స్ఫూర్తి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఒక పలక, ఒక బలపం, ఒక పుస్తకం, ద్వారా రాత పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కల్లూరు ప్రాథమిక పాఠశాలలో బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఒక మంచి కార్యక్రమానికి ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, పాఠశాలను దేవాలయంగా, గురువులను దేవుళ్ళుగా భావించి విద్యార్థులు కష్టపడి చదివితే వారు ఉన్నత స్థానంలో ఉంటారని సూచించారు. మంచి చదువులు చదివి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. అదేవిధంగా ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వ్యాల్ కు ధన్యవాదములు తెలిపారు మరియు దాతల ద్వారా స్వీకరించిన విరాళం ద్వారా పాఠశాలల లోని విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్నారు ఖమ్మం పాటి యశ్వంత్ సాయి కు ఎన్ ఐ టి చదువుతున్న విద్యార్థికి 62,500 చెక్కును విద్యార్థి తల్లిదండ్రులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు.




# యూరియా కోసం రాస్తారోకో



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆళ్లపల్లి మండలంలో బుధవారం యూరియా కోసం రైతులు రోడ్డుపై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ మండలంలోని రైతులకు ప్రభుత్వం సరిపడ యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రోజుల తరబడి వ్యవసాయ పనులు మానుకొని సొసైటీ కేంద్రాల వద్ద పడి గాపులు కాస్తున్నా యూరియా దొరకని పరిస్థితి నెలకొందని ఇప్పటికే మొక్కజొన్న చివరి దశలో ఉందని, అదునుకు యూరియా వేయకపోతే పంట దిగుబడి తగ్గుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సొసైటీ అధికారులు రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలని కోరారు.

# రేవంతుడి ఆశీర్వాదం అందుకున్న విజయుడు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బూర్గంపాడు మాజీ జెడ్పిటిసి బట్టా విజయ్‌గాంధీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పినపాక ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు తోడ్పాటుతో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రేవంతుడి ఆశీస్సులు ఆదుకోవడంతో ఆయన ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో పార్టీకి విధేయుడిగా ఉండి పాయం వెంకటేశ్వర్లు గెలుపుకి శక్తి వంచన లేకుండా కృషి చేసిన ఆయనను గురంతించి రేవంత్‌రెడ్డితో కల్పించిన మంత్రికి ఎంఎల్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ



**ప్రజాపక్షం/మణుగూరుః** మణుగూరు మండలం తిర్లాపురం గ్రామపంచాయతీ 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతన అంగన్‌వాడి బిల్డింగ్ నిర్మాణానికి బుధవారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్, ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, గుండగాని నాగేశ్వరరావు, సంకపెల్లి రవీందర్ రెడ్డి, ఎండి రహీం పాషా, సీతయ్య, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నా

**ప్రజాపక్షం/కారేపల్లి:** మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెండింగ్ వేతనాలు, కనీస వేతనం అమలు చేయాలని తదితర సమస్యలపై తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిసస్ అండ్ వర్కర్ యూనియన్(సిఐటియు అనుబంధం)రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సింగరేణి మండలంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ధర్నాను ఉద్దేశించి సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా గ్రామ పంచాయితీ కార్మికులుగా పని చేస్తున్న అనేక సమ్మెలు ఆందోళనలు పోరాటాలు దశలవారీగా నిర్వహించిన, గత ప్రస్తుత ప్రభుత్వాలు సమ్మె సందర్భంగా చేసుకున్న ఒప్పందాలను అమలు చేయడం లేదని ఇది కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నట్లుగా ప్రభుత్వాలను భావించవలసి వస్తుందని విమర్శించారు. అతదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమమే..

**ప్రజాపక్షం/సత్తుపల్లిః** మూడేళ్ళకు ఒకసారి ప్రతిష్టాత్మకంగా జరిగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సత్తుపల్లి యూనిట్ ఎన్నికలు బుధవారం సత్తుపల్లి లోని సంఘ భవనంలో జరిగాయి. ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికలో యూనిట్ అధ్యక్ష కార్యదర్శులుగా కేశవరెడ్డి, సూర్య ప్రకాశరావు లను ఎన్నికయ్యారు. ఆర్థిక కార్యదర్శిగా జి.కృష్ణయ్య, సహాధ్యక్షులుగా బూరుగు దాసు,ఉపాధ్యక్షులుగా డి.కృష్ణయ్య, వాణి, సహాయ కార్యదర్శులుగా సాంబశివరెడ్డి, నర్సయ్య, ప్రచార కార్యదర్శిగా మధుసూదన రాజు, జిల్లా కౌన్సిలర్ లుగా యోగానందం,కమల కుమారి, మహబూబ్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన వేల్పుల కృష్ణయ్య,రఘుపతి రెడ్డి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు.

**వేచి చూస్తున్నాం...ఉద్యమించడానికి సిద్ధమే...**

దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సాచివేత ధోరణిని మనిస్తున్నామని, అనివార్యమైతే విశ్రాంత ఉద్యోగులుగా ఉద్యమానికి సమాయత్తంగా ఉన్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కళ్యాణం కృష్ణయ్య, సుబ్బయ్యలు ప్రకటించారు. బుధవారం సత్తుపల్లి లోని సంఘ కార్యాలయంలో కేశవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రిటైరైన ఉద్యోగులు సంవత్సరాల తరబడి తమకు రావలసిన డబ్బుల కోసం ఆవేదనతో ఎదురు చూస్తున్నారని అన్నారు. హైదరాబాదులో మంగళవారం ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం జరిపిన చర్చలలో ఎలాంటి ప్రయోజనం కలగలేదని ఆవేదన వ్యక్తం చేసారు. విశ్రాంత ఉద్యోగుల పెండింగ్‌లో ఉన్న బకాయిల సాధన కొరకు అవసరమైతే ఉద్యమిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేసారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు బద్రుద్దీన్, అద్దంకి వెంకటరత్నం, రామిశెట్టి సుబ్బారావు, బివి.రామారావు, సరోజిని, సూరా సత్యనారాయణ, మాధవరెడ్డి, రత్తయ్య, పూర్ణ చంద్రరావు తదితరులు సత్తుపల్లి, వేంసూరు మండలాల నుండి పాల్గొన్నారు.